بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ      وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 18.12.2015 (Telugu)

**ఇప్పుడు ఆకాశము క్రింద కేవలం ఒక్క సందేశహరుడు మాత్రమే యున్నాడు, ఒక్క గ్రంధము మాత్రమే యున్నది. అనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. వారు గొప్ప, ప్రవక్తలందరిలో ఉత్తములు, ప్రవక్తలందరిలో సంపూర్ణ, పరిపూర్ణ, ఖాతముల్ అన్బియా, ఉత్తమోత్తమ మానవులు. వారి విధేయత వలన అల్లాహ్ తఆలా లభించును. అంధకార ముసుగులు తొలగిపోవును. ఈ ప్రపంచములోనే నిజమైన మోక్షపు లక్షణములు బహిర్గతమగును.**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 18.12.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ ప్రకటన చేసినప్పటి నుండి నేటి వరకు అహ్మదియ్య వ్యతిరేకులు లేదా తమను తాము విద్యావంతులని భావించువారు అనేక విమర్శలు చేయుచు వచ్చుచున్నారు. ఆరోపణలను కొనసాగించుచున్నారు. వీరు చేయుచున్న అతి పెద్ద ఆరోపణ ఏమనగా నవూజుబిల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తనను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే గొప్పగా భావింతురు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానపరిచే కొన్ని వాఖ్యములు చేసినారు. ఇదే నిందను నేడు వీరు జమాఅత్ సభ్యులపై సంధించుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదివిన వారు, అహ్మదియ్య జమాఅత్ లిటరేచర్ చదివిన వారు లేదా వారి ఉపదేశములను వినిన వారు వెంటనే ఈ నామమాత్రపు ఉలమాలు, అశాంతి రేపు ఉలమాలు పీడనమును పుట్టించుటకే ఈ ఆరోపణలు చేయుచున్నారని సత్యస్వభావికులెవరైనా అర్థము చేసుకున్నారు.

ఇప్పుడు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వివిధ పుస్తకములలో యున్న పలు పంక్తులను ప్రవేశపెట్టెదను. వారు బరాహీనె అహ్మదియ్య రచించినప్పటి నుండి తమ మరణము సమయమున చివరి పుస్తకము రచించినప్పటి వరకు లేదా అంతకు ముందు వరకు కొన్ని పంక్తులను ప్రవేశపెట్టెదను. వీటిలో వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని, అంతస్తును ప్రస్తావించినారు. బరాహీనె అహ్మదియ్యలో వారొక చోట ఇట్లనిరి. "ఇప్పుడు ఆకాశము క్రింద కేవలం ఒక్క సందేశహరుడు మాత్రమే యున్నాడు, ఒక్క గ్రంధము మాత్రమే యున్నది. అనగా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. ప్రవక్తలందరిలో వారు గొప్ప, ఉత్తములు, ప్రవక్తలందరిలో సంపూర్ణ, పరిపూర్ణ, ఖాతముల్ అన్బియా, ఉత్తమోత్తమ మానవులు. వారి విధేయత వలన అల్లాహ్ తఆలా లభించును. అంధకార ముసుగులు తొలగిపోవును. ఈ ప్రపంచములోనే నిజమైన మోక్షపు లక్షణములు బహిర్గతమగును. పవిత్ర ఖుర్ఆన్ నిజమైన, సంపూర్ణ మార్గదర్శనములు, ప్రభావితములు కలిగియున్నది. దాని ద్వారా సత్యమైన జ్ఞానములు, విజ్ఞానములు లభించును. మానవ మలినముల నుండి హృదయము పవిత్రమగును. మూర్ఖత్వము, నిర్లక్ష్యము, సందేహముల ముసుగుల నుండి మోక్షము పొంది యదార్థమైన నమ్మకము వరకు మానవుడు చేరును." మరల బరాహీనె అహ్మదియ్యలో ఇట్లనిరి. "మహా గొప్ప సందేశహరుని అతి చిన్న సేవకులలో

నేను కూడ ఒకడిని. వారు ప్రవక్తల నాయకులు, ప్రవక్తల కిరీటం." మరల 1886లోని తమ రచన సుర్మ చశ్మఆరియాలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి గురించి వారిట్లనిరి. "ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అంతర పవిత్రము, సంపూర్ణ నమ్మకము, గౌరవము, సిగ్గు, సత్యము, శుభ్రత, నమ్మకము, విశ్వసనీయత, దైవ ప్రేమకు అవసరమున్న విషయములన్నిటిలో సందేశహరులందరి కంటే గొప్ప, అందరి కంటే ఉత్తమ, ఉన్నత, సంపూర్ణ, మహా, స్పష్టమైన, పవిత్రమైన స్థాయిలో యుండిరి అందుకే వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా సంపూర్ణ సుగంధములతో అందరి కంటే ఎక్కువ వారిని సుగంధమయం చేసెను. గతము, తరువాత వచ్చేవారందరి యద, హృదయములలో విశాలమై, పవిత్రమైన, అమాయకమైన, ప్రకాశంతమైన యద, హృదయము కలిగియున్నందున వారిపై గతము, తరువాత వచ్చువారి సువార్తవాణీల కంటే దృఢమైన, సంపూర్ణ, ఉన్నత, పరిపూర్ణమైన సువార్తవాణీ పొందుటకు అర్హులైరి. ఇందుకు అతి పవిత్రమైన, విశాలమైన, విస్తారమైన దర్పణమైరి."

మరల 1991 లోని తమ రచన తౌజీహె మరామ్‌లో దైవవాణి అత్యుత్తమ స్థాయి గొప్ప ప్రత్యక్షమును ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "ఈ స్థితి ప్రపంచములో ఒక్క వ్యక్తికి మాత్రమే లభించినది. అతడే సంపూర్ణ మానవుడు. మానవ పరంపరలన్నియు అతనిపై ముగిసినవి. మానవ ప్రతిభ గోళము సంపూర్ణమైనది. యదార్థముగా వారు దైవ సృష్టి గీత తుది శిఖరము. (అనగా అల్లాహ్ తఆలా పుట్టించిన మానవుని అంతిమమునకు ఒక గీత గీసినచో దాని తుది కోణము) ఉన్నతుల దశలన్నిటికి శిఖరము. (అత్యంత శిఖరమునకు చేరిరి) దైవ వివేకము చిన్న చిన్న, అతి క్రింది స్థాయి నుండి సృష్టి పరంపరను మొదలు పెట్టి దాని అత్యున్నత శిఖరమునకు చేర్చెను. దాని పేరు మరో విధంగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. దీని అర్థము అతి ప్రశంసించబడిన. అనగా సంపూర్ణ విశిష్టతల రూపం. స్వభావము పరంగా ఈ ప్రవక్త స్థాయి అత్యంత గొప్ప స్థాయి. బాహ్య రూపంలో మహా గొప్ప దైవవాణి వారికి లభించినది. అద్భుత స్థాయి ప్రేమ కూడ అభించినది. ఇదెంత గొప్ప స్థాయి అనగా నేను (ఇట్లనిరి ఈ గొప్ప స్థాయి నేను అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం), మసీహ్ (అనగా ఈసా అలైహిస్సలాం) ఇద్దరు ఈ స్థాయికి చేరలేరు."

మరల 1892-93లోని రచన రూహాని ఖజాయిన్ సంపుటి 5లో యున్నది. ఆయిన కమాలాతె ఇస్లాం రెండు భాగములలో గలదు. ఇందులో ఉర్దు, అరబ్బి భాగమున్నది. ఇందులో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి గురించి వారిట్లనిరి. "మహోజ్వలమైన కాంతి మానవునికి ప్రసాదించబడినా మానవులందరిలో సర్వశ్రేష్టుడైన ముహమ్మద్‌కే ఆ కాంతి విశేషంగా అనుగ్రహింపబడింది. ఆ కాంతిని దేవదూతలు పంచుకోలేరు. నక్షత్రాలు పంచుకోలేవు. చంద్రునిలోను ఆ కాంతి లేదు. సూర్యునిలోనూ లేదు. సముద్రాలలోనూ లేదు. పద్మరాగాల్లో లేదు. నవకతాల్లో లేదు. ఇంద్రనీలాల్లో లేదు. మౌక్తికాల్లో లేదు. ఆకాశంలో, వేదభూమిలో వున్న పదార్థంలోనూ లేదు. అది సమగ్ర మానవునిలోనే వుంది. సమగ్రమైన రూపంలో వున్న ఆ మహా వ్యక్తిలో వుంది. ఆయన మన గురువు, యజమాని ముహమ్మద్. దేవునికి ప్రీతి పాత్రుడు. ప్రవక్తలందరిలో ప్రముఖుడు. అల్లాహ్ దృష్టిలో వున్నవాళ్ళందరికి నాయకుడు. అందుకే ఆ మహా కాంతి అతనికి ప్రసాదించబడినది. అదే విధంగా కొంత వరకు అతనితో పోలిన వారికి ఆ కాంతి దట్టమైనది. మన గురువు, యజమాని, నిరక్షరుడైన ప్రవక్త. సత్య స్వరూపుడు, సర్వ పరీక్షలలో నెగ్గిన ముహమ్మద్. (అతనికి శాంతి లభించుగాక)"

మరల రూహాని ఖజాయిన్ సంపుటి 8 లోని క్రీ॥శ॥ 1984 రచన ఇత్తిమాముల్ హుజ్జహ్‌లో ఇట్లనిరి. "ఆ మానవుడు అందరి కంటే సంపూర్ణుడు. పరిపూర్ణ మానవుడు. పరిపూర్ణ సందేశహరుడు. సంపూర్ణ శుభములతో వచ్చెను. వారితో ఆధ్యాత్మిక అవతరణ, ఫలితము వలన ప్రపంచ మొదటి ప్రళయము ప్రత్యక్షమైనది. చనిపోయిన

ఒక ప్రపంచము మొత్తం అతని రాకతో జీవితము పొందినది. ఆ శుభమైన సందేశహరుడు హజ్రత్ ఖాతముల్ అన్బియా, ఇమాముల్ అస్ఫియా, ఖత్ముల్ ముర్సలీన్, ఫఖ్రురన్నబియ్యీన్, గౌవరనీయులైన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారే. ఓ ప్రియిమైన దేవుడా! ఆ ప్రియమైన సందేశహరునిపై ప్రపంచ ఆరంభము నుండి ఎవరిపై పంపని కరుణ, దురూద్ పంపుము." మరల 1984లోని తమ ఆరియా ధరమ్ పుస్తకములో వారిట్లనిరి. "మా పూర్తి పరిశోధనతో మేము అమాయకుల నాయకులు, స్త్రీ కడుపులో నుండి జన్మించిన పవిత్రులందరి నాయకులను ఖాతముల్ అన్బియా అని గుర్తించెదము.ఎందుకనగా వారిపై సర్వ ప్రవక్తృత్వములు, పవిత్రములన్నియు, విశిష్టతలన్నియు ముగిసినవి." మరల 1897లోని రచన సిరాజె మునీర్‌లో ఒక చోట ఇట్లు వ్రాసిరి. "మనము న్యాయ దృష్టితో చూచినప్పుడు మొత్తం ప్రవక్తృత్వ పరంపరలోని గొప్ప స్థాయి వీరత్వము, సజీవ ప్రవక్త, దైవ ఉన్నత స్థాయి ప్రియమైన సందేశహరునిగా ఒక్క పురుషున్నే తెలుసుకుంటాము. అనగా వారే సందేశహరుల నాయకులు, ప్రవక్త గర్వకారణము, ప్రవక్తల కిరీటము. వారి పేరే ముహమ్మద్ ముస్తఫా, అహ్మద్ ముజ్తబా సల్లల్లాహు అలైహి వసల్లం. గతములో వేల సం॥లలో లభించని కాంతి వారి విధేయతలో పది రోజులు నడిచినా లభించవచ్చును.

1898 సం॥లోని వారి రచన కితాబుల్ బరియ్యలో ఒక చోట ఇట్లనిరి. "మా సందేశహరులు సల్లల్లాహు అలైహి వసల్లం సంకేతములు, మహిమలు రెండు రకాలు. ఒకటి వారి హస్తము లేదా వారి ప్రవచనము లేదా వారి కార్యము లేదా వారి దుఆతో ప్రత్యక్ష్యమయ్యెను. ఇటువంటి మహిమలను గణించినచో సుమారు మూడు వేలు యున్నవి. రెండవ రకమైన మహిమలు వారి సమాజము ద్వారా సదా బహిర్గతమగుచున్నవి. ఇటువంటి సంకేతములు లక్షల వరకు చేరినవి. ఇటువంటి సంకేతములు బహిర్గతము కాని శతాబ్దము ఏదియును గడవలేదు. ఈ కాలములో నా ద్వారా అల్లాహ్ తఆలా సంకేతములను చూపుచున్నాడు. ఈ సంకేతముల మొత్తం పరంపర ఏ కాలములో కూడ ఆగదు. నిశ్చయముగా దైవ ప్రవక్తలలో అందరికంటే గొప్ప ప్రవక్త, అందరి కంటే ప్రియమైన వారు గౌరవనీయులైన ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లమే. ఎందుకనగా ఇతర సందేశహరుల సమాజములు ఒక అంధకారములో పడియున్నవి. గత సంఘటనలు, కథలు మాత్రమేవారి వద్ద యున్నవి. కాని ఈ సమాజము సదా అల్లాహ్ తఆలా తాజా తాజా సంకేతము పొందుచున్నది. అల్లాహ్ తఆలా ప్రతి కాలములో ఎవరో ఒక్కరిని ఆ సంపూర్ణ పవిత్రుని సంకేతము చూపుటకు పంపినాడు. ఈ కాలములో మసీహ్ మౌవూద్ పేరున నన్ను పంపెను." అనంతరం రూహాని ఖజాయిన్ సంపుటి 19లో గల 1900 సం॥లోని తమ పత్రిక అర్బయీన్‌లో ఇట్లు వ్రాసిరి. నేను నిజముగా చెప్పుచున్నాను. భూమిపై సంపూర్ణ మానవులు ఒక్కరే జరిగినారు. వారి భవిష్యవాణీలు, దుఆలు ఆమోదించబడి, ఇతర మహిమలు ప్రత్యక్షమగు విషయము సమాజ అనుచరుల ద్వారా నది వలె అలల రూపంలో నేటికి కొనసాగుచున్నది. ఈ లక్షణము, శక్తి కలిగియున్న ధర్మము ఇస్లాం తప్ప మరెక్కడ యున్నది ? ఇస్లామీయ సంకేతములు, శుభములను ఎదురించగల వారెక్కడ, ఏ దేశములో యున్నారు.

క్రీ॥శ॥ 1902లోని తమ రచన కిష్తి నూహ్‌లో ఇట్లనిరి. మానవ జాతి కొరకు ఇప్పుడు ఏ పవిత్ర ఖుర్‌ఆన్ తప్ప మరో గ్రంధము లేదు. మానవులందరి కొరకు ప్రవక్త, సిఫారసు చేయువాడు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరెవ్వరు లేరు. కనుక ఆ వైభవోపేతుడైన ప్రవక్తతో నిజమైన ప్రేమ ఏర్పాటు చేయుటకు ప్రయత్నించుము. అతనికి తప్ప మరెవ్వరికి అతనిపై ప్రాముఖ్యత ఇవ్వకుము. తద్వారా మీరు ఆకాశమున మోక్షము పొందిన వారిలో వ్రాయబడుదురు. క్రీ॥శ॥1902లోని వారి రచన నసీమె దావత్‌లో ఇట్లనిరి. ఆ సర్వశక్తిమంతుడు, నిజమైన, పరిపూర్ణ దువునికి మా ఆత్మ, మా శరీర ప్రతి అంగము సాష్టాంగము చేయును. అతని చేతితో సృష్టిలోని ప్రతి వస్తువు మొత్తం శక్తులు ప్రత్యక్షమైనవి. అతని ఉనికి వల్లనే ప్రతి వస్తువు ఉనికి పొందినది. అతని విద్యను దాటి

ఏ వస్తువు లేదు. అతని సృష్టి, అతని శక్తిని దాటి ఏదియును లేదు. వేలాది దురూద్, సలామ్, కరుణలు, శుభములు ఆ పవిత్ర సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించుగాక! వారి ద్వారా మేము సజీవ దేవున్ని పొందినాము. మా నిజమైన దేవుడు అనంత శుభములు గలవాడు. అనంత శక్తులు, అనన్య అందములు, అనన్య ఉపకారములు అతడు తప్ప మరెవ్వరు లేరు. ఇటువంటి దేవుడు మాకు ఆం-హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా లభించినాడు. మరల 1903లోని రచన లెక్చర్ సియాల్కోట్‌లో ఇట్లనిరి. కొన్ని ధర్మములలో ప్రస్తావించలేని దుష్టత్వములు చేరినవి. అవి మానవత్వమునకు కూడ విరుద్ధమైనవి. ఈ లక్షణములన్నియు ఇస్లాం అవసరం కొరకే యుండెను. (పాత ధర్మములలో చేరిన దుష్టత్వములు ఇస్లాం అవతరించు కొరకే) ఇస్లాం కంటే ముందు సర్వ ధర్మములు చెడిపోయినవని, ఆధ్యాత్మికత కోల్పోయివని ఒక వివేకి తప్పక అంగీకరించును. సత్యమును బహిర్గత పరచుటకు మన సందేశహరుడు సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప సంస్కర్త. గతించిన సత్యమును మరల ప్రపంచములో పరిచయం చేసిరి. ఈ గర్వములోమా నబీ సల్లల్లాహు అలైహి వసల్లం నకు ఎవరు సాటి లేరు. మొత్తం ప్రపంచమును వారు అంధకారములో పొందిరి. వారి రాకతో ఆ అంధకారము జ్యోతితో మారిపోయెను.

1905లోని వారి పుస్తకము బరాహీనె అహ్మదియ్య ఐదవ భాగంలో ఇట్లనిరి. ఇటువంటి ధర్మము ప్రసాదించిన దేవునికి వేలాది కృతజ్ఞతలు. దైవ భక్తి, దైవమును పరిచయం చేసుకొనుటకు సాటిలేని, ఏ కాలములో దొరకని సాధనము లభించును. ఏ సందేశహరుని ద్వారా మనము ఈ పవిత్ర ధర్మములో చేరినామో ఆ అమాయక ప్రవక్తపై వేలాది దురూద్. తమ రక్తముతో ఈ తోటను పోషించిన ఆ నబీ కరీం అనుచరులపై వేలాది కరుణలు.

1907లోని తమ పుస్తకము హఖీఖతుల్ వహీలో ఇట్లనిరి. ముహమ్మద్ నామము గల ఈ అరబి సందేశహరున్ని నేను సదా ఆశ్చర్యముతో చూచెదను. వేలాది దురూద్, సలాం వారిపై, వారెంత గొప్ప స్థాయి సందేశహరులు. అతని గొప్ప స్థాయి అంతము తెలియదు. అతని పవిత్ర శక్తిని అంచనా వేయుట మానవుని పని కాదు. వారి స్థాయిని గుర్తించే విధముగా గుర్తించనందుకు విచారము. ప్రపంచము నుండి అంతమైన దైవ ఏకత్వమును ఆ ఒక్క ధీరుడే మరల ప్రపంచములో పరిచయం చేసెను. వారు దేవున్ని అత్యుత్తమ స్థాయిలో ప్రేమించిరి. అత్యుత్తమ స్థాయిలో మానవజాతిని కూడ ప్రేమించెను. అతని హృదయ రహస్యము తెలిసిన దేవుడు గతము తరువాత వచ్చేవారందరి సందేశహరులలో వారికి ప్రాముఖ్యత ప్రసాదించెను. వారి కోరికలను వారి జీవితములో వారికి ప్రసాదించెను. ప్రతి ప్రయోజనమునకు చెలిమ వారే. వారి ప్రమేయము లేనిదే ఏదేని ప్రయోజనమును ప్రకటించు వ్యక్తి మానవుడు కాదు షైతాన్ సంతానమగును.

1908లోని తన పుస్తకము చశ్మ మారిఫత్‌లో ఇట్లనిరి. ప్రపంచమునందు గతములో అనేక సత్యస్వభావికులు గడిచినారు. ఇక ముందు కూడ వత్తురు. కాని అందరిలో ఉత్తమ, అతి గొప్ప, సర్వోన్నత దైవ పురుషున్ని మేము పొందినాము. వారి పేరే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. వారి కొరకు అల్లాహ్ దేవదూతలు శాంతి ప్రార్థనలు చేయుదురు.

అల్లాహ్ తఆలా స్వార్థపరుల బంధము నుండి ముస్లిం సమాజమును రక్షించుగాక? వీరు ఆం-హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసున్ని నమ్ముదురుగాక! ముస్లిం సమాజ గౌరవమును నిలుపుటకు ఇదొక్కటే మార్గము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను, ఆదేశములను చదివి, వాటిని అర్థము చేసుకొను అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కూడ కలిగించుగాక! ఆం-హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా తన వరకు చేరు సరియైన భావము, అనుగ్రహమును మనకు ప్రసాదించుగాక!

BOOK POST (PRINTED MATTER)

To,

.....................................................................

.....................................................................

.....................................................................